www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి


మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -349 బుధవారం12 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గ్రూప్ -2 ఫలితాలు విడుదల

గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ
600 మార్కులకు 447.088 మార్కులతో
తొలి ర్యాంకు సాధించిన వెంకట హర్షవర్ధన్
టాప్ 31 ర్యాంకులలో అందరూ అబ్బాయిలే
లక్కిరెడ్డి వినిషారెడ్డికి 32వ ర్యాంకు



## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,**మార్చి 11ప్రజావినికిడి:** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు



# నేటినుంచి అసెంబ్లీ

నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది.



## నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం

మారిషస్ పర్యటనలో ప్రధాని మోదీ
అత్యున్నత పురస్కారంతో సత్కారం
మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని
కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ
గంగాజలంతో పాటు పలు
బహుమతులు అందజేసిన
నరేంద్ర మోదీ
మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన
విందులో పాల్గొన్న నరేంద్ర మోదీ


2లో

## నీళ్లను ఆంధ్రాకు వదిలి తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శ
కాంగ్రెస్ వచ్చింది... కరవు తెచ్చిందని ఎద్దేవా
బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలకు నీరు ఇచ్చామన్న కేటీఆర్

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కనపెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడం ద్వారా తెలంగాణలో పంటలను ఎండబెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది...మిగతాది 2లో...



## పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు

ఈనెల 13వ తేదీ నుంచి గద్దర్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం
జీఓ జారీ చేసిన ప్రభుత్వం



3లో

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్
పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా ఉంటుందన్న రాజ్‌నాథ్ సింగ్
అభ్యంతరాలు ఉంటే ఆ అంశాలను స్టాలిన్ లేవనెత్తవచ్చన్న కేంద్ర మంత్రి


2లో

# ప్రభుత్వ తీరును ఎండగడదాం

అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో
కెసిఆర్ కీలక ఆదేశాలు

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు.మిగతాది 2లో...



## పాకిస్థాన్ లో రైలును హైజాక్

బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్ఏ
జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి
బందీలుగా 400 మంది ప్రయాణికులు



2లో

## సొరంగంలోకి రోబోలు

నేటినుంచి సహాయక చర్యల్లో మరమనుషులు
కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్న అన్వి సంస్థ
సొరంగంలో మరో మృతదేహం ఆనవాలు


2లో

# నేటినుంచి అసెంబ్లీ

(మొదటి పేజి తరువాయి)

14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

## నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం



న్యూఢిల్లీ, **మార్చి 11ప్రజావినికిడి:**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

(మొదటి పేజి తరువాయి)

రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి - భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, **మార్చి 11ప్రజావినికిడి:**
నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు.పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు.నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.

## నీళ్లను ఆంధ్రాకు వదిలి తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు

**(మొదటి పేజి తరువాయి)** కరవును తెచ్చిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమవుతోందని ఆయన విమర్శించారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే ఏం చేయాలో తెలియక కొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో ఎండాకాలంలోనూ చెరువులు నిండుగా కనిపించాయని, నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలపోతున్నాయని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోళ్లతో రైతు సంతోషంగా ఉన్నాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా రైతు భరోసా రాక, సాగునీరు ఇవ్వక, విత్తనాలు, ఎరువులు ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలపై కక్ష కట్టారని ఆరోపించారు.

## పాకిస్థాన్ లో రైలు హైజాక్ !

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:**
పాకిస్థాన్ లో ఓ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ను స్వతంత్ర ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ తో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఈ దుశ్చర్యకు పాల్పడింది. వందలాంది మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకుంది. ఈ క్రమంలో ఆరుగురు సైనికులను హతమార్చింది. 400 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై బీఎల్ఏ మిలిటెంట్లు దాడి చేశారు. రైలులోని మొత్తం 9 బోగీలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ మేరకు రైలును హైజాక్ చేసినట్టు బీఎల్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనకు తమదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. పాక్ భద్రతా బలగాలు ఏవైనా చర్యలకు దిగితే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది.
పాకిస్థాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. దేశంలోని 44 శాతం భూభాగం ఈ రాష్ట్ర పరిధిలోకే వస్తుంది. అయితే, దేశంలోనే అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఇదే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన డీప్ సీ పోర్టుల్లో ఒకటైన గ్వాదర్ పోర్టు బలూచిస్తాన్ లోనే ఉంది.

## కాంగ్రెస్ సోషల్ మీడియా దుష్ప్రచారం

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నా రాజకీయ భవిష్యత్‌పై గత రెండు రోజులుగా కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆర్ఎస్పీ హెచ్చరించారు.నేను రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానో, ఏ వర్గాల భవిష్యత్ కోసం పనిచేయాల్నో నాకు క్లారిటీ ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మీ లాగా పదవులకోసం ఢిల్లీకి మూటలు మోసే సంస్కృతి నాకు లేదు. అన్ని పైసలు కూడా నా దగ్గర లేవు. తెలంగాణలో తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాల విముక్తికి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ సరైన వేదిక అని బలంగా నమ్మి ముందుకు వెళ్తున్నానని పేర్కొన్నారు. రేపు బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సాహంతో తెలంగాణ 2.0ను ఎలా సృష్టించాలన్న పనిలో బిజీగా ఉన్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# గ్రూప్ -2 ఫలితాలు విడుదల

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:**
: రాష్ట్రంలో గ్రూప్ -2 ఫలితాలు విడుదల అయ్యాయి. 783 గ్రూప్ -2 పోస్టుల భర్తీకి గత సంవత్సరం డిసెంబరు 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్స్ జాబితా, ఫైనల్ 'కీ'ని టిజిపిఎస్సి సభ్యులతో కలిసి చైర్మన్ బుర్రా వెంకటేశం మంగళవారం విడుదల చేశారు. అభ్యర్థుల మార్కులతో కూడిన జనరల్ ర్యాంకుల జాబితాను టిజిపిఎస్సి అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరించారు. కమిసన్ వెబ్‌సైట్‌లో గ్రూప్ 2 ఒఎంఆర్ షీట్లు ఉంచింది.
783 గ్రూప్ 2 ఉద్యోగాలకు భర్తీకి 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 50 శాతానికి పైగా గైర్హాజరయ్యారు. నాలుగు పేపర్లకు 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో 13,315 మందిని ఇన్‌వ్యాలిడేటెడ్‌గా ప్రకటించి, తాజాగా 2,36,649 మంది అభ్యర్థులతో జనరల్ ర్యాంకింగ్ జాబితా(జిఆర్ఎల్)ను టిజిపిఎస్సి విడుదల చేసింది. జిఆర్ఎల్ ఆధారంగా తగిన సంఖ్యలో అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపిక చేస్తారు. వారికి వ్యక్తిగతంగా, టిజిపిఎస్సి వెబ్‌సైట్ ద్వారా సమాచారం అందిస్తారు. అందువల్ల అభ్యర్థులు నోటిఫికేషన్ ఇచ్చిన సమయంలో పేర్కొన్న ప్రకారం, అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలి.టాప్- 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే

గ్రూప్ -2 పరీక్ష ఫలితాల్లో పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. నాలుగు పేపర్లకు గానూ మొత్తం 600 మార్కులకు పరీక్షలు జరగగా, నారు వెంకట హర్షవర్ధన్ అనే విద్యార్థి 447.088 మార్కులతో తొలి ర్యాంకు సాధించారు. అలాగే వడ్లకొండ సచిన్ రెండో ర్యాంకు, బి. మనోహర్ రావు మూడో ర్యాంకులతో సత్తా చాటారు. టాప్- 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం. లక్కిరెడ్డి వినిషారెడ్డి 408.713 మార్కులతో 32వ ర్యాంకు పొందారు. ఆ తర్వాత బైకాడి సుస్మిత 41వ ర్యాంకు, కొప్పు శ్రీవేణి 69వ ర్యాంకు, వీరంరెడ్డి శ్రీలత 113వ ర్యాంకు, బైళ్ల శ్రావణి 126వ ర్యాంకు, ఎరవడ్డ నిఖిత 144వ ర్యాంకు, శ్రవంతి లింగం 152వ ర్యాంకు, మిల్కురి సాయిచందన 162వ ర్యాంకు, దరావత్ అనూష 163వ ర్యాంకు సాధించారు.

**టాప్ -10 ర్యాంకర్లు వీరే**

1. నారు వెంకట హర్షవర్ధన్ (447.088 మార్కులు) ఒసి
2. వడ్లకొండ సచిన్ (444.754 మార్కులు) ఒసి
3. బి. మనోహర్‌రావు (439.344 మార్కులు) బిసి డి
4. శ్రీరామ్ మధు (438.972 మార్కులు) బిసి బి
5. చింతపల్లి ప్రీతమ్ రెడ్డి (431.102 మార్కులు) ఒసి
6. అఖిల్ ఎర్రా (430.807 మార్కులు) ఒసి
7. గొడ్డేటి అశోక్ (425.842 మార్కులు) బిసి బి
8. చిమ్ముల రాజశేఖర్ (423.933 మార్కులు) ఒసి
9. మేకల ఉపేందర్ (423.119 మార్కులు) బిసి డి
10. కరింగు నరేష్ (422.989 మార్కులు) బిసి బి

**14న గ్రూప్ 3 ఫలితాలు**

రాష్ట్రంలో గ్రూప్స్ ఫలితాల వెల్లడికి రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 14న గ్రూప్- 3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను టిజిపిఎస్సి వెల్లడించనుంది. వీటితో పాటుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈనెల 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల జనరల్ ర్యాంకింగ్ జాబితా ఈనెల 19న ప్రకటించనున్నారు. రాష్ట్రంలో 563 గ్రూప్- 1 ఉద్యోగాలు, 783 గ్రూప్ -2, 1,365 గ్రూప్ -3 పోస్టులతో పాటు 581 వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు గతంలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వ తీరును ఎండగడదాం

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

## పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:** తెలంగాణ సినిమా రంగానికి విశేష సేవలనందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని, ప్రముఖ నటులు ఎం. ప్రభాకర్ రెడ్డి పేరుపై ఉన్న ప్రజాదరణ పొందిన చలన చిత్రానికి అవార్డును కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు నంది అవార్డుల స్థానంలో (గద్దర్ అవార్డుల) కోసం జీఓ ఎంఎస్ నెంబర్ 25 జీఓ (ఐ అండ్ పిఆర్) మంగళవారం ప్రభుత్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే 2014 నుంచి 2023 వరకు అప్పటి తెలంగాణ ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇవ్వకపోవడంతో, ఆ సంవత్సరాలకు సంబంధించి ఒక్కో సంవత్సరానికి ఒక ఉత్తమ చలన చిత్రానికి అవార్డు నివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఫీచర్ ఫిలిం కాటగిరిలో మొట్టమొదటి సారిగా ఉర్దూ భాషా చిత్రాలకు కూడా అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గద్దర్ చలన చిత్ర అవార్డులకు సంబంధించిన దరఖాస్తులు ఏసి గార్డ్ లోని తెలంగాణ చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ గద్దర్ అవార్డులను పలు కేటగిరీల్లో ఇవ్వనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.జాతీయ సమైక్యతపై చలన చిత్రం, బాలల చలన చిత్రం, పర్యావరణం, హెరిటేజ్, చరిత్రలపై చలన చిత్రం, డెబిట్ ఫీచర్ ఫిలిం, యానిమేషన్ ఫిలిం, సోషల్ ఎఫెక్ట్ ఫిలిం, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిం, ఇతర కేటగిరీల్లో భాగంగా తెలుగు సినిమాలపై బుక్స్, విశ్లేషణాత్మక వ్యాసాలు, ఆర్టిస్టులు, టెక్నీషియన్‌లకు వ్యక్తిగత అవార్డులు అందిస్తామని ప్రభుత్వం ఈ జిఓలో తెలిపింది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

### రోబోలను రంగంలోకి దింపిన అధికారులు



నాగర్‌కర్నూల్**మార్చి 11ప్రజావినికిడి:**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (÷ఃఓ) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం12 మార్చి 2025

### టియు డబ్ల్యూ జె (ఐజెయు) జిల్లా ద్వితీయ

## మహాసభలకు తరలిన జర్నలిస్టులు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** టియు డబ్ల్యూ జె (ఐజెయు) రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభలకు స్థానిక జర్నలిస్టులు తరలి వెళ్లారు.మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గ నుండి టియు డబ్ల్యూ జె (ఐజెయు) మఫిషియల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గుడుపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్ తో జర్నలిస్టులు వాహనాల్లో తరలి వెళ్లారు.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని ప్రగతి రిసార్ట్స్ లో జిల్లా ద్వితీయ మహాసభలకు నియోజకవర్గం నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా మహాసభల్లో చర్చించనున్నారు.గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై ఏమాత్రం స్పందించలేదని జర్నలిస్టులు పేర్కొన్నారు.ఈ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించినందుకు కృషి చేయాలని కోరారు.జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టి యు డబ్ల్యూ జే కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భాస్కర్, రమేష్, నీరటి శివ, శ్రీనివాస్,విష్ణు,రాజు, జగన్,రాఘవేందర్ యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, కృష్ణయ్య,మల్లేష్, శంకర్,సలీం,ఫెరోస్ ఖాన్,ఇలియాస్, సమీ,బాలిశ్వర్, రాములు,పవన్, కుమార్,శ్రీనివాస్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్ మృతికి న్యాయం..

### ప్రిన్సిపాల్,పిఈటి అరెస్ట్,రిమాండ్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గత నెల ఫిబ్రవరి 5వ తేదీ 2025 సాయంత్రం శాస్త్రా ద గ్లోబల్ స్కూల్ షాద్ నగర్ లోని స్కూల్ భవనం పై నుండి కిందికి పడి చనిపోయిన నీరజ్ కేసు విషయంలో విచారణ జరిపి నిన్న అనగ 10/03/2025 రాత్రి 9 గంటలకు నీరజ్ చావుకు కారణమైన స్కూల్ ప్రిన్సిపల్ నరేంద్ర రాయ్ ని, పిఈటి కరుణాకర్ లను కస్టడీలోకి తీసుకొని రిమాండ్ చేసి చర్లపల్లి జైలుకు షాద్నగర్ పోలీసు వారు తరలించడం జరిగింది . అనుమానాస్పద మృతి అయినందున సెక్షన్ 194 చేసి తర్వాత పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి ఐ పి సి సెక్షన్ 107 చేసి పంపించడం జరిగిందని పోలీసు వారు తెలిపారు.


## 11తరగతి గదులను ప్రారంభోత్సవం..

## చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్):**నార్సింగ్ మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ హైస్కూల్లో 81 లక్షల పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మించిన 6 తరగతి గదులు అలాగే 1.43 లక్షల ఏడబ్ల్యూ పినిధుల ద్వారా నిర్మించిన 11తరగతి గదులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నర్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెను గౌడ్,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు, కౌన్సిలర్ లు,వార్డు మెంబర్ లు అధికారులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,( కొత్తూర్):
రంగారెడ్డి జిల్లా, కొత్తూర్ మండలం లోని ఇన్ముల్ నర్వ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం 5వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయం లో షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, అర్చకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానించారు. దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఆగిర్ రవి కుమార్ గుప్తా, మాజీ ఎంపీపీ శివ శంకర గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నేతలు అగ్గనూర్ బస్వం,లింగం నాయక్, కుమారస్వామిగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింహులు, మాణిక్యం,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

### పిల్లలు ఇద్దరిని చంపి దంపుతుల ఉరి

### హైదరాబాద్ హబ్సీగుడాలో ఘటన

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:**అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి



హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని, మధుమెహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్వకుర్తి లో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## బిజెపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారిని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు బిజెపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీ చంద్రశేఖర్ తివారి ని సెంట్రల్ ఎస్టి కమిషన్ మెంబర్ శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్ ,శ్రీ ప్రేమేందర్ రెడ్డి,శ్రీ ప్రదీప్ రావుతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.బీజేపీ సంఘటన పర్వులో భాగంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెంబర్ షిప్ ఇంచార్జి గా అలాగే మహబూబాబాద్ జిల్లా సంస్థగత ఎన్నికల ఇంచార్జిగా పని చేసిన విషయాలపై చంద్రశేఖర్ తివారి తో చర్చించారు.పార్టీ క్యాడర్ తక్కువ ఉన్న ప్రాంతంలో కూడా శ్రీవర్ధన్ రెడ్డి అధికంగా బిజెపి మెంబర్ షిప్ చేయడాన్ని తివారి ఈ సందర్భముగా అభినందించారు అని తెలియ చేశారు.

# కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

### దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన

### గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం

### కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ములుగు **మార్చి 11ప్రజావినికిడి:**
తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి



నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## కొత్తూరు అయ్యప్ప స్వామి ఆలయానికి 51,000 విరాళం

### అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..



ప్రజావినికిడి,(షాద్ నగర్): కొత్తూరులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య రూ. 51,000 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా విరాళం అందజేస్తున్నట్లు అందే బాబయ్య తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు విరాళాలు అవసరమని, అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"దైవ సేవయే మానవ సేవ" అనే తత్త్వంతో ఆలయ అభివృద్ధికి సహకరించడం గర్వంగా భావిస్తున్నానని అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు బాబయ్య సేవా స్ఫూర్తిని ప్రశంసించారు.అలాగే, బీజేపీ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు ఇతర బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జనార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ

## ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల లేఖ

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు లేఖ

### 9 పేజీల లేఖ రాసిన 400 మంది ఆర్టీసీ కార్మికులు

### చిన్న చిన్న పొరపాట్లకు తమను తొలగించారని ఆగ్రహం

### పెద్ద పెద్ద స్కాంలు చేశారంటూ సజ్జనార్‌పై ఆరోపణలు

హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:**
తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులకు 400 మంది ఆర్టీసీ కార్మికులు



(సస్పెన్షన్‌కు గురైన) లేఖ రాశారు. ఈ లేఖలో సజ్జనార్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు.సజ్జనార్ అనైతిక, అవినీతికి పాల్పడుతున్నారంటూ ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు ఆర్టీసీ కార్మికులు 9 పేజీల లేఖను రాశారు.హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా




సమావేశంలో పలువురు కార్మికులు మాట్లాడారు. సజ్జనార్ చేసిన అనైతిక పనులతో పాటు అవినీతికి సంబంధించి ఈ తొమ్మిది పేజీల లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.చిన్న చిన్న పొరపాట్లకు తమను ఉద్యోగం నుండి తొలగించడం ద్వారా తమ కుటుంబాలను రోడ్డున పడేశారని సజ్జనార్‌పై కొంతమంది కార్మికులు ఆరోపణలు చేశారు.సజ్జనార్ మాత్రం పెద్ద పెద్ద స్కాంలు చేస్తూ ప్రశాంతంగా ఉన్నారని హన్మకొండ డిపోకు చెందిన ఓ మహిళా కండక్టర్ కంటతడి పెడుతూ ఆరోపణలు చేశారు. సజ్జనార్ గారు, మా వంటి చిన్న చిన్న ఉద్యోగులపై పగబట్టవద్దని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించవద్దని వ్యాఖ్యానించారు. తాము ప్రజల మధ్య ఉన్నప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దే స్థానంలో సజ్జనార్ ఉన్నారని ఆమె అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఘనంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ధర్మ పీఠం స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న అఖిల భారత విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మార్చి 11
విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ధర్మ పీఠం తెలంగాణ రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయంలో పబ్లిక్ గార్డెన్స్ నందు జరిగినటువంటి ధర్మపేట స్వర్ణోత్సవములలో మన విశ్వకర్మ భగవానుని వేదాలలో విశ్వకర్మ విశ్వకర్మ చే ఉద్భవించిన విశ్వబ్రాహ్మణులు ఆచరించవలసిన ఆచారములు మీద ధర్మపేట అభివృద్ధి కోసం అనేక రకమైనటువంటి పండిత వేద పండిత సాహిత్య భారతీయ సనాతన ధర్మము సంస్కృతులు శిల్పకళా వైభవములు అంశాలపై అద్భుతమైనటువంటి ఉపన్యాసములు ప్రసంగములు జరిగినవి.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి మరి కొన్ని ఇతర రాష్ట్రంలో నుండి మహిళలు యువత కవులు పండితులు సాహితీవేత్తలు పురోహితులు సిద్ధాంతాలు వైద్యులు అధికారులు రాజకీయ నాయకులు వివిధ రంగాల్లోని మనం వివిధ రంగాలలోని మన జాతిలోని గొప్ప వారందరూ పాల్గొని సభని దిగ్విజయం చేసినారు.అంతరం అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌ లే జగన్నాథం ని శాలువతో సత్కరించినారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు లాల్కోట వెంకటాచారి పులిగిల్ల శ్రీనివాస చారి గౌరీ శంకరాచారి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైభవంగా రథోత్సవం..

## చిన్న రావిరాల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ మాణిక్యాంబ సమేత సోమలింగేశ్వర స్వామి 18వ,వార్షిక కళ్యాణ మహోత్సవం..





ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్):
అబ్దుల్లాపూర్ మెట్మండలంచిన్న రావిరాల గ్రామంలో శ్రీ మాణిక్యాంబ సమేత సోమలింగేశ్వర స్వామి వారి (18వ)అష్టాదశ వార్షిక కళ్యాణోత్సవం సోమవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామంలో భక్తుల హర్షధ్వానాల మధ్య స్వామివారి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకుని స్వామివారి దర్శనం చేసుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించగా,కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు మహాప్రసాదాన్ని అందజేస్తూ స్వామివారి కృప కటాక్షాలు అందరికీ కలగాలని ప్రార్థించారు. భక్తులకు సేవలందించేందుకు గ్రామ ప్రజలు,కమిటీ సభ్యులు,యువకులు కృషి చేశారు.మంగళవారం ఉదయం 5 గంటలకు రథోత్సవం ఘనంగా నిర్వహించారు ఉత్సవ రథాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో లాగుతూ హర హర మహాదేవా ఓం నమః శివాయ నినాదాలతో భక్తి పరవశు లయ్యారు. రథోత్సవం గ్రామ వీధుల్లో వైభవంగా సాగిపోగా,స్వామివారి రథాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ విధంగా,భక్తుల ఉత్సాహం,గ్రామ ప్రజల సహకారం, కమిటీ సభ్యుల కృషితో శ్రీ సోమలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దంతూరి అనిత మహేందర్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ కళ్లెం శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాలిగం వెంకటేశు,మాజీ ఎంపీటీసీ కన్నె మల్లేష్ యాదవ్,కళ్లెం లింగారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కోలన్ శేఖర్ రెడ్డి,అబ్బవతి బసవయ్య,పబ్బతి బాలకిషన్ గౌడ్, ఎంకేఎస్ బండారి సత్యనారాయణ, నారెడ్డి లింగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు కడవేరు శ్రీనివాసరావు, గండికోట భాస్కర్, కాకర్ల బాలరాజు, పురోహితులు మాడుగుల నారాయణ శర్మ, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం రాజీవ్ యువ వికాసం

**మార్చి 15 నుంచి ఆన్ లైన్ ద్వారాదరఖాస్తుల స్వీకరణ**

**ఏప్రిల్ 6నుంచి దరఖాస్తుల పరిశీలన**

**లబ్ధిదారుల ఎంపిక జూన్ 2నఎంపిక చేసిన లబ్ధిదారులకు**

**మంజూరు పత్రాలు పంపిణీ5 లక్షల మందికి లబ్ధి**

**గత దశాబ్ద కాలంగాయువ వికాసాన్ని విస్మరించినబిఆర్ఎస్ ప్రభుత్వం**

**చాకలిఐలమ్మ యూనివర్సిటీకిరూ. 540 కోట్లు నిధులు**

**మీడియా సమావేశంలోకార్యాచరణ ప్రణాళిక వెల్లడించిన**

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్**మార్చి 11ప్రజావినికిడి:**
రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మలు భట్టి విక్రమార్క్ల వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యువత వికాసం గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారని వివరించారు.ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు. 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు.

స్వయం ఉపాధి పథకం కొరకు ఆన్ లైన్ లో ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందచేస్తామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడం సామాజిక బాధ్యతగా తీసుకున్నదన్నారు.

చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 540 కోట్లు : వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం 540 కోట్ల రూపాయలు కేటాయించిందని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరణ చేస్తామన్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసి రివర్ను ఆనుకుని ఉందని మూసి పునరుజ్జీవం అయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారా అన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుజయ తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీ లక్ష్మీ నరసింహ"స్వామి భజన..




ప్రజావినికిడి, (యాదాద్రి భువనగిరి):
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దార్మిక సాహిత్య సంగీత సభలో శ్రీ గాయత్రి మహిళా భజన మండలి అధ్యక్షురాలు రచ్చ లక్ష్మీబాయి అధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి భజనలు నిర్వహించారు.సంగీత సభ నిర్వాహకులు ప్రశంసించి సన్మానం చేసి స్వామీ వారి ప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో చిన్నం భవాని,
వంగరి చంద్రకళ, రచ్చ హేమలత,బత్తిని వినోద,ఎక్కలదేవి నీరజ, రచ్చ స్వరూప రాణి, ముదిగొండ జ్యోతి, కోట సత్యవాణి, నల్ల ఉమా రాణి, కైరంకొండ రమాదేవి, కైరంకొండ లక్ష్మి, దండే శశిరేఖ,గంజి భాగ్యశ్రీ, భోనగిరి పద్మ,పుల్గం తులసీదాస్,ఆరె నాగమణి,పుల్గం స్వప్న, శ్రీరాం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవం..

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న:ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్..**





**ప్రజావినికిడి,(కొత్తూరు):** ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి అన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అలాగే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్.రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని ఇన్మల్ నార్వ గ్రామంలో హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్లు మిట్టు నాయక్,అజయ్ నాయక్,గోపాల్ నాయక్,శ్యామ్ సుందర్ రెడ్డి,గురంపల్లి శ్రీనివాస్,ఇంద్రసేన రెడ్డి,శివా చారి, గణేష్,రవి,మహేష్,సాగర్,హన్మంత్, నర్సిమా,ఫర్ష, జంగయ్య యాదవ్,మహేష్ యాదవ్,మోహన్, చంద్ర మోహన్,కుమ్మరి కుమార్,ఎనం హరినాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిపురం మునిసిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ప్రజావినికిడి, హైదరాబాద్ /(గుంటూరు):** గుంటూరు పట్టాభిపురం మునిసిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇటీవల హైదరాబాద్ లో చాలా ఘనంగా జరిగింది. 1964-75 మధ్య చదివిన విద్యార్థులు చాలా మంది ఈ సమావేశానికి విచ్చేశారు. చాలామంది 50 సంఎల తరువాత కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలు, చేసిన అల్లరి పనులు గుర్తుకు తెచ్చుకొని అందరూ తమతమ అనుభావాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమ ముఖ్య ఉదేశ్యం పాత విద్యార్థులందరూ మళ్ళీ కలవడంతోపాటు స్కూల్ మూలస్తంభాలుగా నిలిచిన ఉపాధ్యాయులందరి పక్షాన కార్యక్రమానికి విచ్చేసిన రాఘవేంద్రరావు మాస్టర్ కి,స్వరాజ్య లక్ష్మి మేడమ్ కు, విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలియజేసినారు.ఈ సమావేశం జరగడానికి ముఖ్యకారకులు రఘు కుమార్ అలాగే సహకరించిన పతంజలి,నరహరి రావు,సంధ్యశ్రీ, వరలక్ష్మి, అపర్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకొని

# భగవంతుని కృపకు పాత్రులు కావాలి...

**ఇముల్ నర్వ లో ఆంజనేయ స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవం..**

**హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ..**

ప్రజావినికిడి,(కొత్తూరు):
ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని భగవంతుడి కృపకు పాత్రులు కావాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఇముల్ నర్వ గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులువార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ నాయక్,శ్రీరాములు యాదవ్ తదితరులు ఉన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

అత్యాచారాలు చేసి తప్పించుకోవడం కుదరదు

ఆడబిడ్డలకు రక్షణగా శక్తియాప్ తీసుకొచ్చాం

వివేకా హత్య వెనక అసలు కోణం అప్పుడు అర్థం కాలే

తానెప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**అమరావతి,మార్చి 11ప్రజావినికిడి:** ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు..ఇక చెల్లవని..రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని.. అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు. భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాలన్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫొటో పెట్టి.. నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు. తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని ఆయన కుండబద్దలు కొట్టారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి.. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు.. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు.. ఇలాంటివి సహించేది లేదు.. చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి.. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం.. శక్తి యాప్ అందరూ ఇంస్టాల్ చేసుకోవాలి.. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి.. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి.. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్.. శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు.

# పిఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రైతులకు అవకాశం: ప్రభుత్వం




**న్యూఢిల్లీ:మార్చి 11ప్రజావినికిడి:** అర్హులైన రైతులందరికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద వార్షికంగా రూ. 6000 నగదు ప్రయోజనాన్ని అందించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో తెలిపారు. ఇప్పటికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధిలో చేరని రైతులను కూడా దీనిలో చేర్చబోతున్నారు. ఈ పథకంలో చేరేందుకు అ ర్హులైన రైతులందరిని గుర్తించి కేంద్రానికి సహకరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరా రు. 'ఒకవేళ ఎవరైనా చేరనట్లయితే వారిని పి ఎం కిసాన్ నిధిలో చేర్చడానికి మాకు సహకరించండి. అలాంటి రైతులకు గత వాయిదాలు అ ందేలా చూస్తాం' అని చౌహాన్ ప్రశ్నోత్తర సమమయంలో తెలిపారు.అర్హులయిన రైతులందరూ పిఎంకిసాన్ పోర్టల్‌కు వెళ్లి తమను తా ము రిజిష్టర్ చేయించుకోవాలని, ఈకెవైసి చే యించుకోవాలని ఆయన కోరారు. రూ. 2000 చొప్పున మూడు వాయిదాలు రైతు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తామని కూడా ఆయన వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రధాని కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని తమిళనాడుకు సంబంధించిన ఓ ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు. ' వ్యవసాయ మంత్రిత్వ శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ విషయమై నేను రెండుసార్లు తమిళనాడుకు వెళ్లాను.కానీ అక్కడ ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వచ్చి నన్ను కలువలేదు' అన్నారు. 'తమిళనాడు ప్రజలను గౌరవిస్తాం. వారికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాం. 2018 డిసెంబర్ 1 నుంచి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పనిచేస్తోంది. ఈ పథకం కింద భూకమతాలు ఉన్న కుటుంబాలకు సంవత్సరానికి మూడు వాయిదాల్లో మొత్తం రూ. 6000 చెల్లిస్తాం' అని తెలిపారు

# రెండు బైక్‌లను ఢీకొన్న కర్నాటక బస్సు

## ఐదుగురు వ్యక్తుల దుర్మరణం





**కర్నూలు,,మార్చి 11ప్రజావినికిడి:** కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరో బైక్‌పై వెళ్తున్నారు. ఈ రెండు ద్విచక్రవాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.ప్రమాదవార్త తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# కాశ్మీర్‌లో రెండు తీవ్రవాద సంస్థలపై నిషేధం

## ఉత్తర్వులు జారీచేసిన కేంద్రహోంశాఖ

**న్యూఢిల్లీ,మార్చి 11ప్రజావినికిడి:**జమ్మూ కశ్మీర్ కేంద్రంగా పనిచేస్తున్న రెండు సంస్థలపై కేంద్ర హోంశాఖ కొరడా ఝులిపించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆ రెండు సంస్థలపై ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్టు వేర్వేరు ప్రకటనల్లో తెలిపింది. అవామీ యాక్షన్ కమిటీ , జమ్మూకశ్మీర్ ఇత్తిహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎఓ) సంస్థలను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద నిషేధిత సంస్థలుగా ప్రకటిస్తున్నట్టు పేర్కొంది. అవామీ యాక్షన్ కమిటీకి ఉమర్ ఫరూక్ సారథ్యం వహిస్తుండగా, జేకేఐఎంకు మసూర్ అబ్బాస్ సారథ్యం వహిస్తున్నారు. ఏఏసీ, జేకేఐఎంలు జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ భారత వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నాయని ఎంహెచ్ఏ అధికారిక ప్రకటనలో పేర్కొంది. సాయుధ చొరబాట్లు, అంశాంతి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా అశాంతి రెచ్చగొడుతున్నట్టు తెలిపింది. జాతి వ్యతిరేక ప్రసంగాల చేయడం, హింసను ప్రేరేపించడం, రాళ్లు రువ్వడం వంటి ఘనటనల్లో ఉమర్ ఫరూక్, ఇతర సభ్యుల ప్రేమయంపై అనేక కేసులు నమోదుకావడాన్ని ప్రస్తావించింది. మసూర్ అబ్బాస్ నేతృత్వంలోని జేకేఐఎం జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ, భారత వ్యత్రిరేక ప్రచారం, ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇస్తోందని తెలిపింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల కోసం ఆ సంస్థ సభ్యులు నిధులు సేకరిస్తున్నటు పేర్కొంది. ఆయా కారణాల దృష్ట్యా 1967 చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద రెండు సంస్థలపైన ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్టు ఎంహెచ్ఏ స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



**అమరావతి మార్చి 11ప్రజావినికిడి:**

రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు.

అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్- స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# టిటిడి అన్నప్రసాద ట్రస్ట్‌కు భారీ స్పందన

## 2200 కోట్లు దాటిన విరాళాల మొత్తం

**తిరుమలమార్చి 11ప్రజావినికిడి:):** తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు రూ.2,200 కోట్లు దాటాయని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. 1985లో తిరుమలలో అన్నదాన పథకాన్ని నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించారు. 2014లో శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్‌గా తితిదే పేరు మార్చింది. నాడు 2వేల మందితో ప్రారంభమై .. ప్రస్తుతం రోజుకు లక్ష మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసే స్థాయికి ట్రస్ట్ అభివృద్ధి చెందింది.ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాదాపు 9.7లక్షల మంది దాతలు ఉన్నారు. వీరిలో రూ.కోటి.. అంతకంటే ఎక్కువ మొత్తం విరాళాలు ఇచ్చిన దాతల సంఖ్య 139. తిరుమలలో ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలు. కాగా.. ఇప్పటి వరకు 249 మంది దాతలు రూ.44లక్షల చొప్పున విరాళం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరుమలలో అన్న ప్రసాదంపై తితిదే ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు మరింత రుచిగా, శుచిగా అన్న ప్రసాదం వితరణ చేస్తున్నాం. భోజనం మెనూలో వడలను కూడా వడ్డిస్తున్నారు. తితిదే అందిస్తోన్న అన్నప్రసాదంపై భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని బీఆర్ నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# పూజారి, ఇఓల అవినీతిపై విచారణ జరపాలి: కొండా సురేఖ

ఆభరణాల మాయంపై పూజారి, ఈఓల అవినీతిపైప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి

పూజారి ఆనంద్ శర్మను విధుల నుంచి తప్పించాలని ధార్మికసంఘాల డిమాండ్

వెంటనే ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలనికమిషనర్‌ను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్: మార్చి 11ప్రజావినికిడి:** జోగులాంబ ఆలయంలోని ఆభరణాల మాయంపై పూజారి, ఈఓల అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయట పడతాయని వనపర్తికి చెందిన దూప,దీప, నైవేద్య అర్చక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి పూజారి ఆనంద్ శర్మను విధుల నుంచి తప్పించాలని కోరారు. దీనిపై తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని దేవాదాయ కమిషనర్‌ను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ, ఈఓ పురేందర్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు.

కొత్తకోట ఆశ్రమ అర్చకుడు శివానంద స్వామి ఈ నిరసనలో పాల్గొన్నారు. శక్తిపీఠాలలో ఒక పీఠం అయిన అలంపూర్ జోగులాంబ ఆలయ పవిత్రతను కాపాడాలని అర్చక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మపై క్రిమినల్ కేసులు ఉన్నందున వెంటనే సస్పెండ్ చేయాలని వారు సూచించారు. మూడు నెలలుగా ఆనంద్ శర్మ పై ఆరోపణలు వస్తున్నా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు వ్యవహారిస్తున్నారని, వెంటనే చర్యలు చేపట్టాలని దూప,దీప, నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు పివి లక్ష్మీకాంతాచార్యులు, ఉపాధ్యక్షుడు నడరాజ్, బాల లింగయ్య, రవీందర్ రావు, విరాతాచార్యులు మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు.

# జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం



**జీడిమెట్ల:మార్చి 11ప్రజావినికిడి:** మేడ్చల్ జిల్లాలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సుభాష్‌నగర్‌లో ప్లాస్టిక్ ట్రే గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు ఎగిసిపడటంతో దట్టంగా పొగలు అలుముకున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నాలు చేస్తోంది.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరిగినట్లు వివరాలు వెల్లడి కాలేదు. మంటలు అంటుకున్నాయని గుర్తించిన కార్మికులు వెంటనే బయటకు పరుగెత్తుకుంటూ వచ్చారని పోలీసులు తెలిపారు. స్థానికులు ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారని వెల్లడించారు. గోదాంలో ఉన్న ప్లాస్టిక్, ఫైబర్ అన్నీ మంటల్లో కాలిపోయాయని తెలిపారు.

# బాహుబలి-2 రికార్డును క్రాస్ చేసిన 'ఛావా'




ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'ఛావా' బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విక్కీ కౌశల్, రష్మిక మందన్న నటించిన ఈ చారిత్రక చిత్రం విమర్శలకు ప్రశంసలను దక్కించుకుని, రికార్డుల మోత మోగిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో విక్కీ కౌశల్ ఛత్రపతి శివాజీ తనయుడు 'శంభాజీ మహరాజ్' పాత్రలో జీవించాడు. కాగా, 'ఛావా' చిత్రం తాజాగా బాహుబలి-2 రికార్డును దాటేసింది. రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్లో వచ్చిన బాహుబలి-2 సినిమా బాలీవుడ్ లో రూ.510 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడా కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. కేవలం 25 రోజుల్లోనే రూ.516 కోట్లు వసూలు చేసింది. ఓవరాల్ గా బాలీవుడ్ లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో 'ఛావా' 6వ స్థానంలో ఉంది. 'ఛావా' చిత్రం ఫిబ్రవరి 14న రిలీజైంది.

# సినిమాలో అవకాశాలు తగ్గాయి

## యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా: ప్రకాష్‌వారియర్

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్ ద్వారా ఫేమస్ అయ్యింది. తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.



# ఎనర్జిటిక్ డ్యాన్స్, గ్లామర్‌తో 'అది దా సర్‌ప్రైజ్'




వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన రాబిన్ హుడ్ చిత్రం నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ సింగిల్ 'అది దా సర్‌ప్రైజ్'ను విడుదల చేశారు. మొదటి రెండు పాటలు బ్లాక్‌బస్టర్స్ అయిన తర్వాత ఈ పాటను ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది. టైటిల్‌కి తగినట్లుగా, ఈ పాట కేతికా శర్మ పాత్ర చుట్టూ ఉన్న ఆశ్చర్యకరమైన, హాస్యభరితమైన సంఘటనల శ్రేణిని ప్రదర్శిస్తుంది. జివి ప్రకాష్ కుమార్ బీట్‌లతో కూడిన హై-ఎనర్జీ మాస్ పాటను అందించారు. ఈ ప్రత్యేక పాటలో కేతికా శర్మ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో తన గ్లామర్‌ని జోడించి, పాటను విజువల్ ట్రీట్‌గా మార్చింది. సోషల్ మీడియాలో ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచిన ఈ పాట థియేటర్స్‌లో ప్రేక్షకులను డ్యాన్స్ చేయించేలా పక్కాగా కనిపిస్తుంది. నీతి మోహన్, అనురాగ్ కులకర్ణి తమ అద్భుతమైన గాత్రాలతో ఈ పాటకు ప్రాణం పోశారు. అకాడమీ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసిన సాహిత్యం పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ పాట వైబ్‌కి తగ్గట్టు మంచి ఎనర్జిటిక్‌గా ఉంది. ఈ పాటలో చివరి విజువల్స్‌లో నితిన్, శ్రీలీల కలిసి చేసిన డ్యాన్స్ పాటను నెక్స్ లెవెల్‌కి తీసుకు వెళ్ళింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన రాబిన్‌హుడ్ సినిమా మార్చి 28న పెద్ద తెరపైకి రానుంది.


# రష్మికకు మద్దతుగా నిలిచిన కొడవ

కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హోం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.



# 'చిరంజీవి నన్ను అలా పిలిచారనుకోలేదు..'

అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలోకి వచ్చి ఆ తర్వాత హీరోగా ఎదిగి.. తనకంటూ ఓ గొప్ప ఫ్యాన్ బేస్ ఏర్పరుకున్నారు నేచురల్ స్టార్ నాని. అయితే ఆయన సినిమాల్లో హీరోగా నటించడమే కాకుండా.. ప్రొడ్యూసర్‌గా కూడా అవతారం ఎత్తారు. 'వాల్‌పోస్టర్ సినిమా' అనే బ్యానర్‌పై ఆయన పలు చిత్రాలను నిర్మించారు. తాజాగా ప్రియదర్శి హీరోగా.. నటించి 'ది కోర్టు : స్టేట్ వర్సెస్ ఎ నోబడి' అనే సినిమాను కూడా నాని నిర్మించారు. ఈ సినిమా మార్చి 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తనకు జరిగిన ఓ అనుభవాన్ని నాని మీడియాతో పంచుకున్నారు. హీరో నాగచైతన్య పెళ్లిలో నాని కారు దిగి వస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవి ఎదురుగా వచ్చారట. ఆయన నానిని చూసి 'ప్రొడ్యూసర్ గారు బాగున్నారా?' అని పలకరిస్తే.. తనను కాదు అని నాని అనుకున్నారట. అశ్వినీదత్ వంటి గొప్ప ప్రొడ్యూసర్లు వస్తున్నారేమో అని వెనక్కి చూస్తే ఎవరూ లేరని నాని చెప్పారు. ఆ తర్వాత చిరంజీవి.. నానిని చూస్తూ 'మిమ్మల్నే ప్రొడ్యూసర్ గారు' అని అని హగ్ ఇవ్వడంతో షాక్ అయ్యాను అని నాని పేర్కొన్నారు. కాగా, 'దసరా' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ సినిమా చేస్తున్నారు. ఆ చిత్రానికి నాని నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది.



# నా సినిమా పోస్టర్ పై పేడ కొడితే నాకెలా ఉంటుంది?: రాజేంద్రప్రసాద్

రాజేంద్రప్రసాద్... ఒకానొక సమయంలో తెలుగు సినిమా హాస్యాన్ని పరుగులు పెట్టించిన కథానాయకుడు. రాజేంద్రప్రసాద్ కు ముందు తెలుగు సినిమాలలో హాస్యం ఉంది... ఆ తరువాత కూడా ఉంది. కాకపోతే కథలో అది ఒక భాగంగా మాత్రమే ఉండేది. అలా కాకుండా కథానాయకుడి చుట్టూ తిరిగే హాస్యంతో తనదైన మార్క్ చూపించడంలో రాజేంద్రప్రసాద్ సక్సెస్ అయ్యారు. ఆయన తరువాత ఆ స్థాయిలో ప్రభావితం చేసినవారు లేరనే చెప్పాలి. అలాంటి రాజేంద్రప్రసాద్ తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఒక విషయాన్ని గురించి ప్రస్తావించారు. "ఒక రోజు నేను ఎన్టీ రామారావుగారి దగ్గరికి వెళ్లాను. నేను డల్ గా ఉండటం చూసి ఆయన కారణం అడిగారు. నా సినిమా పోస్టర్ పై 'పేడ' కొట్టారు అని చెప్పాను. ఆ మాట వినగానే ఆయన పెద్దగా నవ్వారు. ఎవరో పనిగట్టుకుని వచ్చి నీ పోస్టర్ పై పేడ కొట్టారు అంటే నువ్వు ఎదుగుతున్నావని అర్థం. దానికి నువ్వు సంతోషపడాలిగాని బాధపడకూడదు" అని అన్నారు. "పెద్దాయన ఆ మాట చెప్పిన తరువాత నా ఆలోచనా విధానం మారిపోయింది. అప్పటి నుంచి ఏదైనా పాజిటివ్ గా తీసుకోవడం మొదలుపెట్టాను. సెట్లో రాజేంద్రప్రసాద్ తో కొంచెం కష్టమే అని చెప్పుకుంటూ ఉంటారు. నిజంగానే నేను సెట్లో ఉంటే కాస్త అల్లరిగా... గొడవగానే ఉంటుంది. సీన్ పర్ఫెక్ట్ గా రావడం కోసం వంశీ, నేను పోట్లాడుకునే వాళ్లం. నిజంగానే నేను కాస్త తేడా అయితే రేలంగి నరసింహారావు నాతో 35 సినిమాలు ఎందుకు తీస్తారు? క్రియేటివిటీ విషయంలో గొడవపడటంలో తప్పు లేదు" అని అన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613